# వాలంటీర్‌ల సన్మాన సభలో ఎమ్మెల్యే

తనకల్లు, మే 23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ వద్దగల పొలం సిద్దారెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఉత్తమ ప్రతిభావంతులైన వాలంటీర్‌లకు సన్మాన కార్యక్రమంలో మంగళవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి రెండు వేల కుటుంబాలకు ఒక సచివాలయాన్ని, ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చారన్నారు. ఈ వ్యవస్థలో దాదాపు నాలుగు లక్షల మందికిపైగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారన్నారు. ఈ వ్యవస్థలో వాలంటీర్‌లు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పెన్షన్ నుండి మొదలెడితే దాదాపు 33 రకాలైన సంక్షేమ కార్యక్రమాలను అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారునికి చేరవేయడంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారు. అంతేకాకుండా అత్యవసర సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు మంచి సేవ చేసే కార్యాక్రమాలలో ముందుండి పాల్గొంటున్నారన్నారు. వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏడాది కూడా వాలంటీర్‌ల సేవలకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరించు కుంటున్నామన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సుల భతరంగా ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్‌లు ముందుండి వారి సేవలు ప్రజలకు అందజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారు లు, ఎంపిడిఓ పూల నరసింహులు, యుఆర్‌డి ఆనందయ్య, మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, సుదుము సర్పంచ్ భర్త చిన్నపరెడ్డి, శ్రీని వాసులు న్ధాయుడు, అగ్ని అడ్వైజర్, కొండ మల్లికార్జున, మబ్బు అశోకవర్ధ న్‌రెడ్డి, కోట పల్లి సర్పంచ్ మునే నాయక్,ముండ్లవారిపల్లి సర్పంచ్ రామచం ద్రారెడ్డి, తొట్లపల్లి సర్పంచ్ సురేష్‌కుమార్‌రెడ్డి, తవళం సర్పంచ్ శ్రీనివా సులు, మల్‌రెడ్డిపల్లి సర ్పంచ్ భర్త శివశంకర్, హేమశేఖర్‌రెడ్డి, ఆసు పత్రి అభివృద్ది కమిటీ చైర్మెన్ రాందేశాయిరెడ్డి, చిదానందరెడ్డి, నీళకంఠారెడ్డి, చంద్రమౌళి, తనకల్లు సర్పం చ్ భర్త రామకృష్ణ, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, పెద్దఎత్తున వాలంటీర్‌లు, వైసిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


వాలంటీర్‌లకు సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే

## వృద్ధులకు పాలు, పండు పంపిణీ

అమడగూరు, మే 23 ప్రభాతవార్త
మండలంలోని గాజులపల్లి సమీపంలోని శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం కంచరవాండ్లపల్లి గ్రామానికి చెందిన పచ్చర్ల ఈశ్వరమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు రామకృష్ణ, గోపాల్, తరుణ్‌కిషోర్‌లు వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుటుంబంలో ఏ కార్యక్రమం జరిగినా వృద్ధుల సమక్షంలో జరుపుకుంటామని వారు తెలియచేశారు. పాలు, పండ్లు పంపిణీ చేయడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజస్విని, వృద్ధులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## 1998 డిఎస్‌సి ఉపాధ్యాయుడు మృతి

నంబులపూలకుంట, మే 23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వెలిచెలమల ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న 1998 డిఎస్సి ఉపాధ్యాయుడు ప్రభాకర్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు మండల విద్యాధికారి గోపాల్‌నాయక్ తెలిపారు. 98 డిఎస్‌సి యంటిఎస్( మినిమం టైం స్కేల్) ద్వారా ఉపాధ్యాయుడిగా ఎంపిక అవ్వడం జరిగింది. విధుల్లో చేరిన కొన్ని నెలలకే ఇలా మృత్యువాత చెందడంతో కుటుంబ సభ్యులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన ప్రభాకర్ స్వస్థలం పులివెందుల అని పేరొన్నారు. ఉపాధ్యాయుడి మృతి పట్ల వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు గంగాధర్‌రెడ్డి, ఆంజినేయులునాయక్, వెంకటరా మిరెడ్డిలో పాటు పలువురు ఉపాధ్యాయులు ప్రగాఢ సానుభూతివ్యక్తం చేశారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.


ప్రభాకర్ ఫైల్‌ఫోటో

## సమగ్ర భూసర్వే వేగవంతం చేయాలి - జేసి టిఎస్ చేతన్

ఓబుళదేవరచెరువు, మే 23, ప్రభాతవార్త : సమగ్ర భూసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్ సర్వే కోసం ఎంపిక చేసిన అధికారులను ఆదేశించారు. మండలంలోని తంగేడుకుంట సచివాలయ పరిధిలో మంగళవారం జేసి పర్యటించారు. లింగాలవారిపల్లి, మద్దకవారి పల్లి, బుచ్చిరాజుపల్లి, నల్లచెరువుపల్లి గ్రామాలలో శోత్రియం భూముల సాగుదారులతో తహశీల్దార్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో జేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమగ్ర భూ రీసర్వే, శోత్రియం భూముల రీసర్వేలు విఆర్‌ఓ, సచివాలయ సర్వేయర్లతో సమన్వం చేసుకుని నివేదికలు తయారు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సాగుదారులతో గ్రామసభలు నిర్వహించి వారి నుంచి క్లైంలు స్వీకరించి పట్టాదారు పాసుపుక్తాలు తయారుచేయాలని సర్వేకు ఎంపిక చేసిన 5 జట్లుకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌ఐ నాగేంద్ర, సర్వేయర్ వినోద్‌కుమార్‌రెడ్డి, విఆర్‌ఓ సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న జేసి

## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు-ఎంపిడిఓ

ఓబుళదేవరచెరువు, మే 23, ప్రభాతవార్త : సచివాలయ అధికారులు విధుల పట్ల ఆలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎంపిడిఓ పోలప్ప హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని అల్లాపల్లి సచివాలయాన్ని ఈఓఆర్‌డీ రాజశేఖర్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం ప్రతి రోజూ బయోమెట్రిక హాజరు, మూమెంట్ రిజిష్టర్‌లో ఫీల్డ్‌కు వెళ్ల వివరాలు నమోదు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది మధ్యాహ్నం 3 గంటల లోపు విధులు ముగించుకుని అనంతరం స్పందన కార్యక్రమంలో ఉండాలన్నారు. పెండిగ్‌లో ఉన్న సర్వే, ఈకేవైసి మరియు సర్వీసులు ఎస్‌ఎల్‌ఏ లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధంగా అల్లాపల్లి ఆర్బీకేలో వేరుశనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. తుమ్మలకుంట్లపల్లి, పెద్దసానివారిపల్లి, ఎగువచెర్లోపల్లి, సుందరయ్యకాలనీలో గృహనిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.


వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

## దళితులను మోసగిస్తున్న వైసీపీ ప్రభుత్వం
### - అర్బన్ టిడిపి ఎస్సీ సెల్, ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం - వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

అనంతపురం అర్బన్, మే 23 ప్రభాతవార్త
వైసీపీ ప్రభుత్వం దళితులను మోసగిస్తోందని అర్బన్ టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. వైసీపీ నాలుగళ్లపాలనలో దళితులను పూర్తిగా అణచివేస్తోందని, దళితులపై అనేక కేసులు నమోదుచేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ అనంతపురం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సాకే వెంకటేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజినేయులు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాకే చంద్రశేఖర్, ఎస్సీ సెల్ నాయకుల పొన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్‌లో 250 ర్యాంకు సాధించిన ఉమామహేశ్వరరెడ్డి

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో
కదిరికి చెందిన బొల్లం ఉమామహేశ్వర్‌రెడ్డి యుపిపియస్సీలో 270 ర్యాంకు సాధించారు. వీరి తండ్రి రాజశేఖర్‌రెడ్డి గర్ల్ ్స జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. తల్లి పద్మావతి గవర్నమెంట్ హై స్కూల్‌లో ఫిజికల్ సైన్స్ అసిస్టెంట్‌గా పని చేశారు. 2016లో హైదరాబాద్‌లో ఐఐటిలో బీటెక్ పూర్తి చేశారు. కుటాగుళ్ల మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ధర్మారెడ్డి సమీప బంధువు.


సివిల్స్‌లో 250 ర్యాంకు సాధించిన ఉమామహేశ్వరరెడ్డి

## తైక్వాండో శిక్షకుల సమావేశం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 23 ప్రభాతవార్త
జిల్లా తైక్వాండో సంఘం ఆధ్వర్యంలో తైక్వాండో శిక్షకుల సమావేశాన్ని స్థానిక కళ్యాణదుర్గం రోడ్డు కమిటీహాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ, వేసవి శిక్షణా శిబిరాల గురించి, జిల్లాలో అనుబంధ శిక్షణ క్లబ్బుల గురించి చర్చలు జరిపిన అనంతరం జిల్లాలో తైకా ్వండో సంఘం ఒకటే వుండే విధంగా కార్యాచరణ చేపట్టడానికి తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షులు గురుస్వామి, శిక్షకులు శాంతరాజ్, రామాంజినేయులు, తులసి, కేశవయ్య, వెంకట్, మణీంద్ర, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..


సమావేశంలో పాల్గొన్న తైక్వాండో శిక్షకులు

## ఆక్రమణకు గురైన దేవాలయ భూములు స్వాధీనం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 23 ప్రభాతవార్త
ఆక్రమణకు గురైన ఉప్పరపల్లి శ్రీఆంజనేయస్వామి దేవాలయం భూములను దేవాదాయశాఖ జిల్లా అధికారి రామాంజినేయులు ఆధ్వర్యంలో ఆక్రమణదారుల నిర్మాణాలను తొలగించి దేవాదాయశాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 214లో వున్న 6.50 ఎకరాల దేవాదాయశాఖ భూమిని ఆక్రమణదారులు దౌర్జన్యంగా ఆక్రమించుకుని బండలు నాటారని విషయం తెలుసుకున్న దేవాదాయశాఖ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి జెసిబి సాయంతో నిర్మాణాలను, బండలను తొలగించి తిరిగి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసి రామాంజినేయులు మాట్లాడుతూ దేవాదాయశాఖకు చెందిన భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేదిలేదని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, ఉరవకొండ తనిఖీ అధికారులు, వివిధ ఆలయాల కార్యనిర్వహణ అధికారులు పాల్గొన్నారు.


జెసిబితో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

## చంద్రబాబుతోనే భవిష్యత్తు....కక్కలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి

అనంతపురం రూరల్, మే 23 ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప రాష్ట్ర భవిష్యత్ బాగుపడదని రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ పేర్కొన్నారు. విద్యుత్ కోతలు, ఎంపును నిరసిస్తూ అనంత రూరల్ మండలం కక్కలపల్లి వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ అనుబంద సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మంగళవారం ముట్టడించారు. అంతకు మునుపు పెట్రోల్ బంక్ నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జ్‌లను వెంటనే తగ్గించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి భాద్యతలు చేపట్టి నాలుగేళ్ళు పూర్తవుతున్న రైతులకు మాత్రం ఏమాత్రం న్యాయం జరిగిందిలేదన్నారు. రైతులకు 9గంటల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి నేడు ఆ హామీని తుంగలోతొక్కి రైతులను మోసగించడం జరుగుతుందన్నారు. రైతులు వేసిన పంటలకు ఎండిపోవడం జరుగుతున్నాయని వాటికి జవాబుదారీ ఎవరని ప్రశ్నించారు. వైఎస్ జగన్ అధికారంలోకి వస్తే అందరి భవిష్యత్ బాగుంటుందని ఊరూర తిరిగి ప్రచారం చేసిన ఎమ్మెల్యేలు, నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారన్నారు. చొక్కా పట్టుకుని నిలదీస్తే రైతుల విలువ తెలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ సమస్య ఎప్పుడైనా వచ్చిందా అని ప్రశ్నించారు. పగలు 12 గంటలు విద్యుత్‌ను రైతులకు అధించిన ఘనత టిడిపి దేన్నారు. కేంద్రం ఏది చెబితే అది సిఎం చేయడంతో పాటు వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తున్నారన్నారు. అనంతరం వారు ఏఈకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ అనుబంద సంఘాల అధ్యక్షలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఏఈ సోమశేఖర్‌కు వినతి పత్రం అందిస్తున్న కన్వీనర్ జింకా సూర్యనారాయణ,నాయకులు.

## బెంగుళూరులో జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే సూరి


పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎస్. అక్బర్ కుటుంబాన్ని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బెంగుళూరులోని సైంట్ జాన్స్ ఆసుపత్రిలో మంగళవారం పరామర్శించారు. నాలుగు రోజులక్రితం తమిళనాడు సమీపంలోని నమ్మక్కల్ వద్ద వారు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. డివైడర్లకు ఢ్ర కొని అక్బర్ కుమారుడు సలీం (9) అత్తస్వప్న(59) మరదలు సౌమ్య (28) తీవ్ర గాయాలకు గురయ్యారు. అక్కడి నుంచి బెంగుళూరుకు అంబులెన్స్‌లో తీసుకొచ్చి చికిత్స అందిస్తున్నారు. క్రిటికల్ కేర్‌లో వైద్యం పొందుతున్న స్వప్నతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించారని ఆసుపత్రి వైద్యులను కోరారు. ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. ఐసియు ఇతర వార్డులకు వెళ్లి పరామర్శించారు.

# చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి - కార్మిక సంఘం

యాడికి, మే 23 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిప్యూటి తహశీల్దార్ బాలమ్మకు వినతిపత్రం అందచేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేనేతలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతలకు వెయ్యి కోట్లు కేటాయించాలని, చేనేత కార్మికులకు ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందచేయాలని, ప్రతి చేనేత మగ్గానికి జాకారుడు ఇవ్వాలని, చేనేత కార్మికులకు ముద్ర రుణాలు ఒక లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు మంజూరు చేయాలని, చేనేత రిజర్వేషన్ చట్టం అమలు పరచాలని, యాడికి ఆసుపత్రికాలనీవాసులకు ఇంటి పట్టాలు అందచేయాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటి తహశీల్దార్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బషీర్‌అహ్మద్, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాయకుంట్ల మోహన్, సంజీవులు, షామీర్‌బాషా, మహబూబ్‌బాషా, పెద్దసంజీవులు, హనుమప్ప, శ్రీనివా సులు, తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటి తహశీల్దార్ బాలమ్మకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

## హత్యాయత్నం కేసులో ఇరువురికి రిమాండ్

యాడికి, మే 23 ప్రభాతవార్త
మండలంలోని పుప్పాల గ్రామానికి చెందిన హర్షవర్ధన్ అనే వ్యక్తి పుప్పాల గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సర్పంచు దేవేంద్ర అల్లుడు అయిన గణేష్‌ను వాలంటీర్ నుండి తొలగించి ఆ స్థానంలో హర్షవర్ధన్‌ను నియమించాడని అది మనసులో పెట్టుకుని ఈ నెల 18వతేదీన హత్యాయత్నం చేసిన కేసులో విజయ్‌ప్రభాకర్, గంగిరెడ్డిలను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 23 ప్రభాతవార్త
పట్టణంలోని పోరాటకాలనీ, ఓంశాంతినగర్‌లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ కార్య క్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకుసాగారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

## నేడు యల్లనూరులో గడపగడపకు మన ప్రభుత్వం

యల్లనూరు, మే 23 ప్రభాతవార్త
మండల కేంద్రంలో బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కొండన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియచేశారు.


ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

## పేకాటరాయుళ్ల అరెస్ట్ - 5 ద్విచక్రవాహనాలు, నగదు స్వాధీనం

యాడికి, మే 23 ప్రభాతవార్త
మండలంలోని తిమ్మాపురం గ్రామ శివారులో మంగళవారం పేకాట ఆడుతున్న 13 మందిలో పది మంది పారిపోగా మిగిలిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 36,250 రూపాయల నగదు, 5 మోటర్‌సైకిళ్లు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. దాడుల్లో ఎస్‌ఐతో పాటు ఎఎస్‌ఐ రామాంజినేయులు, భాస్కర్‌రెడ్డి, రవి, శివ, పవన్‌లు పాల్గొన్నారు.


పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న దృశ్యం

## నిరుద్యోగభృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రతిఘటన

బళ్లారి, మే23, ప్రభాతవార్త ;
డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన నిరుద్యోగ యువకులకు ప్రతినెలా నిరుద్యోగభత్యం చెల్లించే యువనిధి యోజనను రాష్ట్రంలోని నిరుద్యోగులందరికీ వర్తింపజేయాలని ఏఐడీవైఓ నేతృత్వంలోని వందలాది మంది నిరుద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐడీవైఓ జిల్లా సమితికి చెందిన నేమకల్ జగదీశ్ ఈ సందర్భంలో మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో ఉత్తీరు ్ణఐన అభ్యర్థులకు మాత్రమే నిరుద్యోగభత్యాన్ని అదీ రెండు సంవత్సరాల వ్యవధికి మాత్రం చెల్లించడం జరుగుతుందని, నూతన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ యోజనల్లో పేర్కొన్నారని, అయితే ఈ షరతును రద్దు చేయాలని, 2022-23 సంవత్సరానికి ముందు డిగ్రీ, డిప్లొమా తదితర వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న వారి పరిస్థితి ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కరించేందుకు మొదటి కేబినెట్ సభలోనే తీర్మానించి షరతుబద్ధమైన ఆదేశం జారీ చేసిందని, తద్వా రా తమది చెప్పినట్లు నడుచుకునే ప్రభుత్వమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గర్వంగా చెప్పారని, వాస్తవానికి నిరుద్యోగ యువకులెందరో ఉద్యోగం, ఉపాధి లేకుండా ఉన్నారని, వారందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని నాలుగేళ్లగా ఉద్యోగాలు లేకుండా ఖాళీగా ఉన్న వారిని గుర్తించి అటువంటి వారికి కూడా నిరుద్యోగభత్యం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో ఆల్ ఇండియా డెమక్రటిక్ యూత్ ఆర్గనైజేషన్ (ఏఐడీవైఓ) రాజ్యసమితి పదాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఏఐడీవైఓ కార్యకర్తలు ప్రతిఘటన జరుపుతున్నప్పటి దృశ్యం

## ప్రభుత్వ గుర్తింపు లేని రఘు సైనిక పాఠశాలను వెంటనే సీజ్ చేయాలి


రఘుసైనిక్ పాఠశాల ముందర ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త
అనంతపురం నగరంలోని కలె క్టర్ కార్యాలయంకు కూత వేటు దూరంలో ఉన్న రఘుసైనిక్ ఇం టర్నేషనల్ పాఠశాలపై చర్య లు తీసుకోవాలని ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో రఘుసైనిక్ పాఠశాల ముందర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఇ.కుళ్లాయిస్వామి, జి.చిరంజీవి మాట్లాడుతూ.. ఎటువంటి ప్రభుత్వ గుర్తిం పు లేకుండా గత సంవత్సరం నుంచి రఘుసైనిక్ ఇంటర్నేషనల్ పాఠశాల పేరుతో నిర్వహిస్తున్న పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఎటువంటి అనుమతులు లేకుండా హాస్టల్ తరగతులు నిర్వహి స్తూ, తమకు తోచినంత 30 వేల నుంచి 95వేల దాకా ఫీజులు వసూలు చేస్తూ, విద్యాశాఖ అధికారులను నిర్లక్ష్యం చేస్తూ ముందుగా తరగతులు నిర్వ హిస్తూ, పుస్తకాలు విక్రయి స్తూ, అడ్మిషన్లు చేస్తూ, టెవంటి మౌలిక వసతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న రఘుసై నిక్ పాఠశాల యాజా మాన్యంపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నగర సహాయ కార్యదర్శిలు వంశీ, ఆనంద్, జగదీష్, మహేష్, విష్ణు, ఉదయ్, ప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులుగా గుత్తా హరి
### - జాతీయ సమన్వయకర్తగా మరో కీలక బాధ్యత - అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ ఉత్తర్వులు

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో
ఐఎస్‌ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులుగా, జాతీయ సమన్వయకర్తగా ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్త గుత్తా హరిసర్వోత్తమ నాయుడు నియమితులయ్యారు. ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశ్యారు. శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తున్న గుత్తా హరిసర్వోత్తమ నాయుడు అలాగే కొనసాగుతారు. తనపై విశ్వాసంతో మూడు ప్రధాన బాధ్యతలను అప్పగించిన చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్‌కు గుత్తా ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ అందిస్తున్న ప్రోత్సాహంతో సంస్థ సేవకు పునరంకిత మవుతానన్నారు.


శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు గుత్తా హరిని సన్మానిస్తున్న దృశ్యం

**గుత్తా హరి నియామకంపై పలువురి హర్షం :**
శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిని జాతీయ ఉపాధ్యక్షులుగా, సమన్వయకర్తగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.పి.రమేష్‌నారాయణ, ప్రముఖ విద్యా వేత్తలు నల్లాని రాజేశ్వరి, గొర్తి వెంకటస్వామి, హైకోర్టు న్యాయవాది సాకే నరేష్ శ్రీశ్రీ కళావేదిక అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి టివి రెడ్డి, కార్యదర్శులు డి.కుళ్లాయప్ప, ఎస్.రామాంజినేయులు, పేరూరు బాలకృష్ణ, అల్తాఫ్, పాల్వాయి రాధిక, తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు, ప్రముఖ సాహితీ వేత్త డా.విఆర్ రాసాని, జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రొద్ద, ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్, గంజాం భ్రమరాంబ, విజయకుమారి, ధనాళి ఉషారాణి, వడ్డీ జగదీష్ తదితరులు అభినందనలు తెలిపారు.

**తిరుపతిలో ప్రపంచ రికార్డు సభల నిర్వహణతో కీలకమలుపు :**
ఐఎస్‌ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో తిరుపతి మహతి కళాక్షేత్రంలో 48 గంటలపాటు ప్రపంచ రికార్డు కార్యక్రమం నిర్వహించడంలో గుత్తా హరి కీలక పాత్ర పోషించారు.

## యోగా మహోత్సవం

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో
నగరంలోని రెవెన్యూ కాలనీ వివేకానంద యోగా కేంద్రంలో ఆర్ట్ ఫుల్‌నెస్ ఇన్స్ట్యూట్, రామచంద్ర మిషన్, సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యం లోయోగా మహోత్సవంలో భాగంగా యోగ మెడిటేషన్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కోర్సులో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ కేంద్రం ప్రెసిడె ంట్ ఎం.రాజశేఖర్‌రెడ్డి, ఆర్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ కోఆర్డినేటర్ ఎం.మధుసూధన్, ఎన్.దివాకర్, డాక్టర్ హరిప్రసాద్, వై.ఆంజినేయులు, కోఆర్డినేటర్ ఇఎన్ మారుతిప్రసాద్, యోగ మాస్టర్ కె.కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా అడిషనల్ ఎస్పీ హనుమంతు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి.గురుస్వామిశెట్టి, డిప్యూటీ మేయర్ కొగటం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోచివరగా ఫారెస్ట్ అధికారి దామోదర్‌రెడ్డి, పర్యవరణ పరిరక్షణపై యోగా శిక్షకులచే ప్రమాణ స్వీకారం చేయించారు. 24, 25 తేదీల్లో ఉదయం 7:30 నుంచి 9 గంటల వరకు వివేకానంద యోగా కేంద్రంలో యోగ మెడిటేషన్‌పై ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.


మాట్లాడుతున్న యోగా శిక్షకులు

## కుడితినిలో 157వ రోజుకు చేరిన రైతుల పోరాటం

బళ్లారి, మే23, ప్రభాతవార్త ; తమ భూములు స్వాధీనం చేసుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగులుగా పడి ఉన్న తమకు ఎటువంటి పరిహారం చెల్లించక తమ భూములు స్వాధీనం చేయక అలక్ష్యం చేస్తున్నారని డిమాండ్ చేస్తూ బళ్లారి సమీపంలో కుడితిని వద్ద రైతులు చేపట్టిన నిరవధిక ప్రతిఘటన మంగళవారంనాడు 157వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ, సీపీఐఎంల నేతృత్వంలో వివిధ రైతుపర పోరాటసంఘాలు, రైతు నాయకులు, రైతు కార్మికులు జరుపుతున్న ఈ నిరవధిక ధర్నా ప్రాంతానికి ఇప్పటివరకు ప్రజాప్రతినిధులెవరూ పాల్గొనకుండా రైతులపట్ల అలక్ష్యం వహించారని ఆరోపించారు. పరిశ్రమల స్థాపనకై ఆర్‌సెల్‌ఆర్ మిట్టల్, బ్రహ్మిణి, ఎన్‌ఎండీసీ తదితర సంస్థలు ఉక్కు పరిశ్రమల స్థాపనకై కుడితిని చుట్టుపక్కల వేలాది ఎకరాల భూమిని స్వాధీనపరుచుకున్నారని, కుడితిని, హరిగినదోని, వేణీవీరాపుర, అంతాపుర, చిక్కఅంతాపుర తదితర గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాల ప్రాంతాన్ని పారిశ్రామికవేత్తలు భూమిని కొనుగోలు చేశారని, కొనుగోలుకు ముందే రైతులకు వివిధ రీతుల్లో ప్రలోభాలకు గురిచేసి భూస్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. నేటికీ ఎటువంటి పరిశ్రమలు స్థాపనగాక, తమ కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఉద్యోగ అవకాశాలు లభించక తాము వీధినపడ్డామని ఆక్రోశం వ్యక్తం చేశారు. జిందాల్, కేపీసీఎల్‌తో పాటు జిల్లాలోని 40కి పైగా స్పాంజ్, ఐరన్ ఫ్యాక్టరీల నుంచి వెలువడుతున్న విషపూరిత రసాయన పొగ కాలుష్యం కారణంగా తమ పంటలు పండక రైతులు పరిశ్రమల కోసం భూములు ఇచ్చారని, ఇప్పుడు ఆ కంపెనీలు పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా కాలం గడుపుతున్నారని, దీంతో తాము వీధినపడ్డామని వారు వాపోయారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని, ప్రతి ఎకరాకు రూ.20 వేలు చొప్పున నెలసరి నిరుద్యోగ పరిహారం చెల్లించాలని, తమ భూములు తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు.



